WWW.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
30-12-2025



## సరిపడా యూరియా నిల్వలు లభ్యం

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

ఖమ్మం జిల్లాలో సరిపడా యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.

06

### అంగరంగ వైభవంగా

# రాములోరి తెప్పోత్సవం

## భద్రాద్రికి పోటెత్తిన భక్తజనంవైకుంఠ ఏకాదశికి భక్తుల కోలాహలం

అంగరంగవైభవంగా భద్రగిరి రామయ్యను గోదావరిలో ఊరేగిస్తూ తెప్పోత్సవం నిర్వహిం చారు. భద్రాచలంలోని సోమవారం సీతారామ చంద్రస్వామికి ఘనంగా తెప్పోత్సవం నిర్వహిం చారు. స్వామి, అమ్మవారిని హంస వాహనంపై గోదావరిలో ఊరేగించారు.



ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా భద్రాచలంలో తెప్పోత్సవం ఘనంగా జరిగింది. కళ్లు మిరుమిట్లు గొలిపే విధంగా బాణాసంచా కాల్చారు. ఆకాశంలో తారా జువ్వలు అంబరాన్ని తాకే విధంగా చూపరులకు కనువిందు చేశాయి. జిల్లాలోని పలు ప్రాంతాల్లో నుంచి భక్తులు రావడంతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా ప్రజలు భద్రాచలంకి వచ్చి తెప్పోత్సవ కార్యక్రమాన్ని తిలకించారు. గోదావరి నది పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిట లాడాయి.



05

## చర్ల ఆదివాసీలు నటించిన ఆది కర్మయోగి లఘు చిత్రానికి ప్రశంస

**సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దిల్ రాజుల ప్రశంసలు**

రవీంద్రభారతిలో విజేతలకు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దిల్ రాజు సమక్షంలో బహుమతులు అందజేశారు. తెలంగాణ ప్రజా పాలన ప్రారంభమైన నాటి నుంచి ప్రభుత్వం అమలు చేస్తోన్న వివిధ సంక్షేమ పథకాలపై షార్ట్ ఫిలిమ్స్ తో పాటు పాటలను బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా ఆహ్వానించారు.



04

## సింగరేణిని ప్రైవేట్ పరం చేయాలనే ఆలోచనను విరమించుకోవాలి

**అసెంబ్లీలో ఎమ్మెల్యే కూనంనేని ప్రస్తావన**

అనేక కుటుంబాలకు ఆసరాగా ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీని భవిష్యత్తులో ప్రైవేట్ పరం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావించారు.



## జెపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ





**జూలూరుపాడు, మహా:** మండల పరిధి కాకర్ల గ్రామంలోని నిరుపేద వితంతు మహిళలకు జెపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇడుపుల రాజు సోమవారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇడుపుల రాజు మాట్లాడుతూ పేదలకు సహాయం, సేవా చేయడం వల్ల ఆధ్యాత్మిక వృద్ధి చెందుతారన్నారు. క్రీస్తు బోధనలతో పాటు ఆయన చూపించిన ప్రేమ, దయ, ఐకమత్యం ప్రతి ఒక్కరు అనుసరించాలని పిలుపునిచ్చారు. నిరుపేదలకు వస్త్ర దానం చేసిన ఇడుపుల రాజును పలువురు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇడుపుల సాంబ, మిరియాల దేవకుమార్, గడిదేసి కరుణాకర్, సున్నం సతీష్, వేల్పుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కబడ్డీ పోటీలపై సమీక్ష



**పినపాక,మహా:** పినపాక మండలంలోని ఏడూళ్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవరి 7వ తేదీ నుండి 11వ తేది వరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే 69వ అండర్ 17 బాలుర జాతీయ కబడ్డీ పోటీలు విజయవంతం చేయడం కోసం అందరూ సమిష్టి గా కృషి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి కోరారు. సోమవారం ఏడూళ్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల అధికారులు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, ప్రైవేటు పాఠశాలల యజమానులతో వారు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ఏడుళ్ల బయ్యారం గ్రామంలో జాతీయస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం మనందరికీ గర్వకారణం అన్నారు. ఈ పోటీలు విజయవంతం చేయడం కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. అదే విధంగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు కూడా ఈ టోర్నమెంటు విజయవంతం చేయడం కోసం సహకరించాలని కోరారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే క్రీడాకారుల కోసం వసతి ఏర్పాట్లు, రవాణా ఏర్పాట్లకు ప్రైవేటు పాఠశాలల యజమానులు సహకరించాలని కోరారు. పోటీల నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు, క్రీడా మైదాన సన్నద్ధత, విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, వసతి, భోజన ఏర్పాట్లపై మండల అధికారులతో విస్తృతంగా చర్చించారు. క్రీడాకారుల భద్రత, వైద్య సదుపాయాలు, అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అలాగే శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. జాతీయ స్థాయి పోటీలు కావడంతో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే క్రీడాకారులు, కోచ్‌లు, అధికారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి స్పష్టం చేశారు. స్వచ్ఛంద సంస్థలు, క్రీడా సంఘాలు, ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేసి ఈ పోటీలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సంకీర్త్, మండల విద్యాశాఖ అధికారి నాగయ్య, జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి వాసిరెడ్డి నరేష్ కుమార్, పిడి వీరన్న, సీనియార్ పిడి ప్రేమ్ కుమార్, గ్రామ పెద్దలు కంది సుబ్బారెడ్డి, ప్రైవేటు పాఠశాలల యజమానులు గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, యూసఫ్, బండారు నరేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, క్రీడా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సింజెంటా వారి సిమోడిస్‌తో మిరప పంటలో అధిక దిగుబడులు

### జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు





**జూలూరుపాడు, మహా:** సింజెంటా వారి సిమోడిస్ వాడకంతో మిరప పంటలో అధిక దిగుబడులు పొందవచ్చునని భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు తెలిపారు. సోమవారం మండల పరిధిలోని కాకర్ల రైతు వేదిక లో ప్రపంచ ప్రఖ్యాతి పొందిన సింజెంటా కంపెనీ వారు ఏర్పాటుచేసిన రైతు అవగాహన సదస్సు లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింజెంటా కంపెనీ వారు రైతులకు ప్రోత్సాహకంగా చేస్తున్న వివిధ కార్యక్రమాలను రైతులకు వివరించారు. అలాగే పంటలలో వచ్చే పురుగు, తెగుళ్ల నుండి పంటను రక్షించుకోవాలని సూచించారు. అనంతరం సిమోడిస్ లక్కీడ్రా నిర్వహించారు. గెలిచిన రైతులకి సిమోడిస్, మిరావిస్ మందులను బహుమతిగ అందించడం జరిగింది. సిమోడిస్ 240 ఎమ్మెల్ / ఏసి మోతాదు వాడకం వలన త్రిప్స్, నల్లిని సమర్థవంతంగా అరికట్టి అధిక దిగుబడికి దోహదపడుతుందని తెలిపారు. మిరావిస్ 200 ఎమ్మెల్ / ఏసి ఆంత్రాక్నోస్, కొమ్మకుల్లుడు, కాయమచ్చ, బుడిద తెగుళ్లకి పనిచేస్తుందని రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఏడిఏ సుధాకర్ రావు, ఏఓ దీపక్ ఆనంద్ ఏఈఓ ప్రసాద్, కంపెనీ సిబ్బంది స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.



## వైన్స్ షాపులపై చర్యలు తీసుకోవాలిఅడిషనల్ కలెక్టర్కు వినతి పత్రం అందించిన బీజెవైయం

**నేలకొండపల్లి, మహా:** స్థానిక పట్టణంలో వైన్స్ షాపులను లలో నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు చేపడుతున్నారని వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ ను కలిసి వినతి పత్రం అందించారు. మండలం లని బోదులబండ కు చెందిన బీజెవైయం జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్ గౌడ్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... నేలకొండపల్లి పట్టణంలో ఉన్న వైన్స్ షాపుల నిర్వాహకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మద్యం వ్యాపారులు సిండికేట్ గా మారి దోచుకుంటున్నారని ఆరోపించారు. వైన్స్ షాపుల వద్ద రహదారుల వెంట వాహనాలు నిలపటం వలన రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతుందని అన్నారు. గ్రామాలలో విచ్చలవిడిగా బెల్టు షాపులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవటం లేదని ఆరోపించారు. వెంటనే సమగ్ర విచారణ నిర్వహించిన తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, రమేష్, జి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## అను కళంకారీ ఫ్యాషన్స్ షోరూంను ప్రారంభించిన కొత్వాల



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా :** పాల్వంచ పట్టణం శాస్త్రి రోడ్ లో నూతనంగా ఏర్పాటైన అను కళంకారీ ఫ్యాషన్స్ షోరూంను సోమవారం రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ప్రారంభం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార వృత్తి దినదిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వ్యాపార రంగంలో రాణిస్తూ ఇతరులకు కూడా ఉపాధి కల్పించే విధంగా చూడాలన్నారు. ఈ షోరూంలో కళంకారీ, పెన్ కళంకారీ, పట్టు, చెందరి, కాటన్ చీరలు, డ్రెస్ మెటీరియల్స్ దొరకనున్నాయి. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, సిపిఎం నాయకులు దొడ్డా రవి, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు(వైవి), కందుకూరి రాము, ఉండేటి శాంతివర్ధన్, గుర్రం వెంకటరత్నం, ఉండేటి ఏసుపాదం, గంధం నరసింహారావు, పద్మ నాయుడు, చింతల చెర్వు రమేష్, వేణు, పెంద్యాల సతీష్, మాజీ కౌన్సిలర్ వేముల సత్యవతి, ఉండేటి రాణి, నామ నిర్మల, లక్ష్మి, కొమ్ము నాగమణి, కొప్పుల రాణి పాల్గొన్నారు.

# పేరుకుపోయిన ఆసుపత్రి వ్యర్థాలు

* పారిశుద్ధ్యం అస్తవ్యస్తం
* దుర్వాసనతో సతమతం
* ఇబ్బంది పడుతున్న సందర్శకులు
* పరివేక్షణ శూన్యం.. పట్టించుకునే వారేరి

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** భద్రాద్రి జిల్లా కేంద్రంలోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి శుభ్రతతో కనిపించాల్సింది పోయి అపరిశుభ్రంగా దర్శనమిస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రి వ్యర్థాలు బహిరంగ ప్రదేశాల్లో పడి వేయడం వల్ల ఆసుపత్రికి వచ్చే రోగులకు సందర్శకులకు ఇబ్బందికరంగా మారింది. ఆసుపత్రి ఆవరణలోకి ఆవులు పందులు కుక్కలు రావడంతో పాటు సంచరించడం వల్ల ఇబ్బందికరంగా మారింది. పర్యవేక్షణ లేని కారణంగానే శుభ్రత కనిపించడం లేదని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఉన్న రోగాన్ని తగ్గించుకునేందుకు ఆసుపత్రికి వస్తే అధ్వానంగా పరిసర ప్రాంతాలను చూస్తే కొత్త రోగాలు అంటుకునే ప్రమాదం కనిపిస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. శుభ్రతకు నిలయంగా నిలవాల్సిన ఆసుపత్రి అపరిశుభ్రతకు కేరాఫ్ గా నిలవడం విచారకరమని మండిపడుతున్నారు. బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు పడి వేయడం బాధాకరం...ఆస్పత్రి బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను పడి వేయడం బాధాకరమని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట



శివశంకర్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రి మొత్తం అపరిశుభ్రంగా కుక్కలకి ఆవులకు నిలయమైందని, హానికరమైన ఆసుపత్రి వ్యర్థాలను హాస్పిటల్ ఆవరణలోనే కుప్పలు కుప్పలుగా పడి వేస్తున్నారని వెంటనే వ్యర్థాలను బహిరంగంగా పడి వేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆసుపత్రిలో శుభ్రత తీరుపై ఆస్పత్రి సూపరెంటెంట్ స్పందించి ఆస్పత్రి ఆవరణలో మంచి వాతావరణం కనిపించే విధంగా చూడాలని ఆయన పేర్కొన్నారు.

## రెన్యూవల్ కొరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించాలి

**భద్రాద్రి బ్యూరో, మహా:** సిఎంపిఎఫ్ పెన్షనర్లు సిపిఆర్ఎంఎస్ కార్డుదారులు రెన్యూవల్ కొరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించాలని సింగరేణి జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జివి.కిరణ్ కుమార్ సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటన పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో పని చేసి పదవీ విరమణ పొంది పెన్షన్ పొందే సిపిఆర్ఎంఎస్ స్కీమ్ ద్వారా హెల్త్ కార్డ్ పొందిన ఉద్యోగులకు 2026 సంవత్సరానికి గాను సిఎంపిఎఫ్ పెన్షన్ పొందుటకు సిపిఆర్ఎంఎస్ హెల్త్ కార్డ్ రెన్యువల్ కొరకు ప్రతీ సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా నవంబర్ నెలలో లైఫ్ సర్టిఫికెట్ ను సమర్పించాల్సి ఉండగా ఇప్పటివరకు చాలా మంది మాజీ ఉద్యోగులు తమ లైఫ్ సర్టిఫికెట్ ను సమర్పించలేదని తెలిపారు. సింగరేణి సంస్థ వ్యాప్తంగా సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డుల మొత్తం 43,358 కార్డుదారులకు 81,595 లబ్దిదారులకు(ఉద్యోగి వారి భాగస్వామి) గాను ఇప్పటి వరకు 66,902మంది మాత్రమే లైఫ్ సర్టిఫికెట్ సమర్పించటం జరిగిందని చెప్పారు. మిగిలిన 14,693 లబ్ది దారులు నిరాటంకమైన పెన్షన్ వైద్య సేవలు పొందటానికి లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలని తెలిపారు. సిఎంపిఎఫ్ పెన్షన్ కొరకు సింగరేణి వ్యాప్తముగా మొత్తం 88,100 పెన్షన్ దారులకు గాను ఇప్పటి వరకు 72,212 మంది పెన్షన్ దారులు మాత్రమే లైఫ్ సర్టిఫికెట్ సమర్పించటం జరిగిందని పేర్కొన్నారు. ఇంకా 15,888( గోదావరిఖని రీజియన్ 9,800, కొత్తగూడెం రీజియన్ 6,088 మంది



పెన్షన్ దారులు పెన్షన్ పొందుటకు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలని తెలిపారు. ఇప్పటివరకు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించని సింగరేణి మాజీ ఉద్యోగులు తమ మొబైల్ ఫోన్ లోని జీవన్ ప్రమాన్ ఫర్ లైఫ్ సర్టిఫికెట్ ఆండ్రాయిడ్ అప్లికేషన్ల ద్వారా లేదా స్వయంగా సిఎంపిఎఫ్ సిపిఆర్ఎంఎస్ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించాలని లేదా దగ్గరలోని మీసేవా కేంద్రం వద్దనైనా సమర్పించి నిరాటంకమైన పెన్షన్ వైద్య సేవలు పొందవలసినదిగా జిఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జివి.కిరణ్ కుమార్ తెలిపారు.

## సిఐటియు జిల్లా కమిటీ సభ్యులుగా కోలీకపోగు సర్వేశ్వరరావు



**సత్తుపల్లి, మహా:** ఖమ్మం జిల్లా సి.ఐ.టి.యు 12వ మహాసభ ఈ నెల 27, 28 తేదీలలో ఖమ్మం పట్టణంలో మంచికంటి భవన్ లో ఘనంగా నిర్వహించారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ మహాసభల అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. దీనిలో భాగంగా సత్తుపల్లి పట్టణానికి చెందిన సి.ఐ.టి.యు నాయకులు కోలికపోగు సర్వేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్వేశ్వరరావు అనేక సంవత్సరాలు ప్రజా ఉద్యమాలు, పోరాటాలు చేసి అంచలంచలుగా కార్మిక నాయకుడిగా కార్మికుల పక్షాన పోరాడుతూ గుర్తింపు తెచ్చుకున్నారు. సి.ఐ.టి.యు జిల్లా నాయకత్వం కొలికపోగు సర్వేశ్వరరావు ను జిల్లా కమిటీలో ఎన్నుకోవడం పట్ల పలు ప్రజా సంఘాలు, సామాజిక సంఘాలు పట్టణ ప్రముఖులు, కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## యూరియా కోసం రైతులు రాస్తారోకో



**తల్లాడ, మహా:** రబీ సీజన్ కు యూరియా కావాల్సిన అన్నదాతలు సోమవారం తల్లాడ వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం ఎదుట సోమవారం ఆందోళన నిర్వహించారు యూరియా లేక పంటలు సాగు చేయలేకపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు అధికారుల నుండి ఎటువంటి హామీ ఇవ్వకపోవడంతో అన్నదాతలు తల్లాడలోని ప్రధాన రహదారి వద్ద రాస్తారోకో చేపట్టారు యూరియా లేక అనేక ఇబ్బందులు పడుతు న్నామని పంటలు చేతికొచ్చే పరిస్థితి లేదని తక్షణమే యూరియాను తెప్పించా లని డిమాండ్ చేశారు దీంతో భారీగా ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది ఈ విషయం తెలుసుకున్న తల్లాడ వ్యవసాయ అధికారి ఎండి తాజు ద్దీన్ ఉన్నతాధి కారులతో మాట్లాడి యూరియాను రైతులందరికీ అందే విధంగా తెప్పిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన రాస్తారోకోను విరమించారు.

## తల్లాడలో ఘనంగా ఇరుముడి కార్యక్రమం



**తల్లాడ, మహా:** తల్లాడలో శ్రీకృష్ణ మందిరంలో ఘనంగా ఇరుముడి కార్యక్రమం జరిగినది. గురు స్వామి తనుగుల.మణికంఠ శర్మ ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక. నాగేశ్వరరావు (చిన్నబ్బాయి) గాదె. నరసింహారావు, గుడుపల్లి. పుల్లయ్య ,సీతారామిరెడ్డి తదితరులు ఇరుముడి కట్టించుకుని శబరిమలై యాత్రకు బయలుదేరి వెళ్ళినారు. తదనంతరం గ్రామీణ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## నాగులవంచ సహకారసంఘమునకు నాబార్డ్ అవార్డు




**చింతకాని,మహా:** అంతర్జాతీయ 2025 సహకార వారోత్సవాల సందర్భంగా రాష్ట్రంలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన సంఘముగా గుర్తించి నాగులవంచ సహకార సంఘమునకు నాబార్డ్ వారు హైదరాబాదులో అవార్డు ఇచ్చినారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా నాగులంచ సొసైటీ మాజీ అధ్యక్షులు నల్లమోతు శేషగిరిరావు, సొసైటీ కార్యదర్శి యలముడి శ్రీనివాసరావు అందుకున్నారు.




## అటవీ చట్టాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: ఎఫ్‌డీవో మంజుల

**కారేపల్లి, మహా:** కారేపల్లి ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని చీమలపాడు అటవీ ప్రాంతంలో అక్రమంగా బోరు లు వేస్తున్న రెండు వాహనా లను ఫారెస్టు అధికారు లు 28వ తేది తెల్లావా రు జామున పట్టుకు న్నారు. దీనికి సంబంధించి ఖమ్మం ఫారెస్టు డివిజనల్ అధికారి వీ. మంజుల వివరాలు వెల్లడించారు. రాగబోయినగూడెం నార్త్ బీట్ కంపార్ట్ మెంట్ నెం.14/2 లో ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా బోరు పాయింట్లు వేస్తున్నారు. విశ్వాసనీయ సమాచారం మేరకు ఎఫ్‌డీవో ఆధ్వర్యంలో ఖమ్మం స్పెషల్ టీమ్ కారేపల్లి రేంజ్ అటవీ సిబ్బంది సంయుక్తంగా తనిఖీలు చేపట్టింది. ఈ తనిఖీలలో టీఎస్12 ఈకే 3699, ఏపీ04ఏపీ3294 బోరు వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎఫ్‌డీవో తెలిపారు. దీనికి సంబంధించి ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అటవీ భూముల పరిరక్షణలో భాగంగా, రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణా వంటి చర్యలపై కఠినమైన పరిరక్షణ విధానాలను పాటిస్తున్నామన్నారు. అటవీ చట్టాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎఫ్‌డీవో వి.మంజుల హెచ్చరించారు. అటవీ ప్రాంతాల్లో అక్రమ కార్యకలాపాలు గమనిస్తే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని ప్రజలను ఎఫ్‌డీవో కోరారు. ఈ దాడులలో ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ పి కిషోర్‌కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు బి.సైదా, డి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్‌ను అప్పగించిన ఎస్ఐ


**కారేపల్లి,, మహా :** పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను రికవరీ చేసిన పోలీసులు సోమవారం యాజమానురాలికి అందజే శారు. ఇల్లందు కు చెందిన సమీనా కౌసర్ ఏడాది క్రితం తన సెల్ ఫోన్ ను కారేపల్లిలో పొగొట్టుకుంది. మహిళ ఇచ్చిన పిర్యాదు తో విచారరించిన ఎస్సై బైరు గోపి పోగొట్టుకున్న ఫోన్ ను రికవరీ చేశారు. దానిని కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో సమీనా కౌసర్‌కు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.



# సింగరేణిని ప్రైవేట్ పరం చేయాలనే ఆలోచనను విరమించుకోవాలి

* మెడికల్ బోర్డును చిత్తశుద్ధితో నిర్వహించాలి
* సింగరేణికి రావాల్సిన బకాయిలు చెల్లించాలి
* కార్మికుల సంక్షేమాన్ని విస్మరించవద్దు
* అసెంబ్లీలో ఎమ్మెల్యే కూనంనేని ప్రస్తావన


**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** అనేక కుటుంబాలకు ఆసరాగా ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీని భవిష్యత్తులో ప్రైవేట్ పరం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావించారు. సింగరేణి కంపెనీ కొద్ది రోజుల్లో ప్రైవేట్ పరం అయ్యే వాతావరణం కనిపిస్తుందని పేర్కొన్నారు. అనేక కుటుంబాలు సింగరేణిపై ఆధారపడి అనేక కుటుంబాలు ఉన్నాయని అలాంటి కంపెనీని ప్రైవేట్ పరం కాకుండా అభివృద్ధికి బాటలు వెయ్యాలని సూచించారు. రిటైర్డ్ కార్మికుల పిల్లల ఉద్యోగాల కొరకు నిర్వహించే మెడికల్ బోర్డును చిత్తశుద్ధితో నిర్వహించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. సింగరేణికి దాదాపు 43 వేల కోట్ల బకాయిలు ఉన్నాయని కంపెనీకి చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కార్మికుల సంక్షేమాన్ని విస్మరించవద్దన్నారు. సింగరేణిలో ఇటీవల రాజకీయ జోక్యం అధికమైందని దీనిని నివారించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కొత్త బొగ్గు బ్లాకులు సింగరేణి ఆధ్వర్యంలోని నడిచే విధంగా ప్రభుత్వం చూడాలన్నారు. సింగరేణి ఉంటేనే అనేకమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రైవేట్ పరం చేయాలనే ఆలోచనను



విరమించుకోవాలని కూనంనేని అసెంబ్లీలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా

**నేలకొండపల్లి, మహా:** అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా కొట్టింది. డ్రైవర్ తృటిలో తప్పించుకున్నారు. స్థానికుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం వద్ద ట్రాక్టర్ పల్టీ కొట్టింది. ఖమ్మం నుంచి ఏపీ లోని ఓ క్వారీ వద్ద కు సోమవారం ట్రాక్టర్ వెళ్తుంది.మండలం లోని చెరువుమాధారం గ్రామం వద్దకు రాగానే ట్రాక్టర్ అదుపు తప్పింది. దీంతో బోల్తా కొట్టింది. డ్రైవర్ లక్ష్మయ్య తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. పక్కనే ఉన్న వ్యవసాయ బావి నుంచి రెప్పపాటులో ప్రమాదం తప్పింది.



## ఈజీఎస్‌ను యధాతధంగా కొనసాగించాలి జీపీ తీర్మానం చేయాలని వినతి

**కారేపల్లి, మహా :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధాతధంగా కొనసాగించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈజీఎస్‌ను యధావిధిగా కొనసాగించాలని కోరుతూ తీర్మానించాలని సోమవారం సింగరేణి జీపీ సర్పంచ్ మేదరి వీరప్రతాఫ్(టోనీ), పాలకవర్గానికి వ్యవసాయ కార్మిక సంఘం వినతిపత్రం అందజేసింది. ఈసందర్భంగా కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వీబీజీ రామ్‌జీ పేరుతో చట్ట సవరణకు చేస్తుందన్నారు. కేంద్రం ఉపాధి హామీ చట్టం నుండి తప్పించుకోనటానికి చట్టాన్ని, స్కీమ్ మారుస్తుందన్నారు. చట్ట సవరణతో 60 శాతం నిధులు కేంద్రం 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఉంటుందన్నారు. ఉన్న ఉపాధి కార్డుల రద్దు చేస్తుందని, కొత్తకార్డు జారీ నిలిపివేసిందన్నారు. పేదలకు ఉపాధీ ని దూరం చేసే వీబీజీ రామ్‌జీ బిల్లుపై పంచాయతీలు తీర్మానించి పేదల పక్షాన నిలవాలని కోరారు. ఈకార్యక్రమంలో వ్యకాస నాయకులు తలారి దేవప్రకాష్, ముక్క సీతారాములు, ఇల్లంగి పిచ్చయ్య, పాసిన్ని నాగేశ్వరరావు, పిట్టల నాగరాజు, నల్లబెల్లి ప్రతాప్, అన్నారపు కృష్ణ తదితరులు ఉన్నారు.



# ఆదీ కర్మయోగి లఘు చిత్రానికి ప్రశంస

## సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దిల్ రాజుల ప్రశంసలు




**చర్ల, మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువతను ప్రోత్సహించే విధంగా వివిధ కళల్లో రాణించే వారిని గుర్తిస్తూ "బతుకమ్మ యాంగ్ ఫిల్మ్ మేకర్స్ చాలెంజ్ " షార్ట్ ఫిల్మ్ మరియు పాటలు వీడియో పాటలు పోటీలు నిర్వహించచడం జరిగింది పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు ఈ నెల 29న బహుమతులు ప్రధానం చేశారు. రవీంద్రభారతిలో విజేతలకు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దిల్ రాజు సమక్షంలో బహుమతులు అందజేశారు. తెలంగాణ ప్రజా పాలన ప్రారంభమైన నాటి నుంచి ప్రభుత్వం అమలు చేస్తోన్న వివిధ సంక్షేమ పథకాలపై షార్ట్ ఫిలిమ్స్ తో పాటు పాటలను బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా ఆహ్వానించారు. ఈ పోటీలో పాల్గొని ప్రతిభ కనబరిచిన వారికి నగదు బహుమతులను అందజేస్తామని ప్రకటించారు. మొదటి బహుమతి 3లక్షలు, ద్వితీయ బహుమతి 2లక్షలు, తృతీయ బహుమతి లక్ష చొప్పున విజేతలకు ఎంఫిడీసీ చైర్మన్ దిల్ రాజు ఐ అండ్ పీఆర్ నగదు బహుమతులను అందజేసారు ఈ ఈ షార్ట్ ఫిలిం కాంపిటేషన్లో సుమారు 550 షార్ట్ ఫిలిమ్స్ కాంపిటీషన్ లో పాల్గొన్నాయి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలానికి సంబంధించిన ఆదివాసీ యువకులు చేసిన లఘు చిత్రం ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది, మారుమూల ఏజెన్సీ గిరిజన ప్రాంతాలలోని వర్షాకాలం మరియు రహదారి లేని గ్రామాలలో గిరిజనులు పడుతున్న



అవస్థలను మేళవిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను జోడిస్తూ తీసిన ఈ లఘు చిత్రం ఎంతగానో ఆదరణ పొందింది,అయితే ప్రైజ్ మనీ బహుమతి దక్కించుకో పోయినప్పటికీ ప్రశంస మాత్రం అందుకుంది ఈ లఘు చిత్రం, ఆదిఖర్మయోగి లో చర్ల మండలానికి చెందిన ఆదివాసి యువకులు కోర్సా శివప్రసాద్, కారం వైష్ణవి,మడివి మహేష్, తెల్లం కవిత, మీడియం అర్జున్, మునగల నానాజీ, దుబ్బ వినోద్, కుంజ అశోక్, లు నటించి మెప్పించారు, జి.లక్ష్మణ్ కుమార్ ఈ లఘు చిత్రానికి దర్శకత్వం వహించగా ప్రొడ్యూసర్ గా సరవనన్ వ్యవహరించారు, సాగర్ పర్యవేక్షణ లో చేశారు, గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఆదివాసి యువకులు నటించడం ఆది కర్మయోగి లఘు చిత్రం రాష్ట్రస్థాయిలో తీసుకువెళ్లి ప్రశంసలు అందుకోవడం పట్ల పలువురు ప్రశంసించారు.





# యాకర్ రెడ్డిని కలిసిన ట్రస్మా నేతలు

**ఖమ్మం, మహా:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డిని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) జిల్లా, పాలేరు డివిజన్ నూతన బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో దయాకర్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇటీవల ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని ఈ సందర్భంగా ఆయనకు పరిచయం చేశారు. అనంతరం పాఠశాలల నిర్వహణలో ఎదురవుతున్న పలు సాంకేతిక ఇబ్బందులు, పెండింగ్‌లో ఉన్న సమస్యలను దయాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వీటిని మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడాలని కోరారు. దీనిపై దయాకర్ రెడ్డి స్పందిస్తూ.. సమస్యలను మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు జి. కాంతారావు, జిల్లా ట్రెజరర్ వై. నరసయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి. ఇర్షద్ అహ్మద్, జిల్లా జాయింట్ సెక్రెటరీ బి. నాగార్జున, జిల్లా ఈసీ మెంబర్ కే. నాగేశ్వరరావు పాల్గొన్నారు. పాలేరు డివిజన్ అధ్యక్షులు పొదిల శివకృష్ణ, సెక్రెటరీ బి. శ్రీనివాస్, ట్రెజరర్ కే. సీతారాములు తదితరులు ఉన్నారు.

# రాముల వారి పెళ్లి తలంబ్రాలు తయారు చేయు ధాన్యముకు పూజ



**చర్ల, మహా:** భద్రాద్రి సీతారామచంద్రస్వామి ఆలయములో సుజాతనగర్ లో ప్రత్యేకమైన పంట వేసిన పండించిన వడ్ల కు (ధాన్యానికి) రాముల వారి పాదాల వద్ద ఉంచి ప్రత్యేకమైన పూజ ఆలయ అర్చకులు సోమవారం నిర్వహించ జరిగినది. సీతారామచంద్ర స్వామి ఆలయ శ్రీ సాయి బాబా గారు దగ్గరుండి ఈ కార్యక్రమం కి సహకరించారు. ఈ వడ్లను చుట్టుపక్కల గ్రామాలకు పంపించి రాములోరి పెళ్లి కొరకు గొటి తలంబ్రాలు భక్తుల చేతుల మీదుగా ఆలయ కేంద్రంగా తయారు చేయుట జరుగుతుంది. ఈ కార్యక్రమం ధర్మ జాగరణ సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తారు.ఈరోజు ప్రత్యేక పూజలు పాలొనేవారు పాల్గొన్నవారు శేశెట్టి సాంబశివరావు వారి దంపతులు మంజు గారు రవితేజ,పెందుర్తి ఆంజనేయులు దంపతులు దొంతు త్రినాథ్ రావు దంపతులు బత్తుల వెంకటేశ్వర్లు దంపతులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహ ప్రముఖ్ ఎం.వి. సుబ్రహ్మణ్యం చర్ల మండల ధర్మజాగరణ హంస కాలిన కార్యకర్త కూరపాటి వీర్రాజు పాల్గొన్నారు.



(ఖమ్మం): ఫెడరేషన్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్స్ కమిటీ (ఎఫ్.ఎల్.పి) తరపున తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న దిలీప్ తాళ్లూరి సోమవారం హైకోర్టు ప్రాంగణంలోని తెలంగాణ బార్ కౌన్సిల్ కార్యాలయంలో తన నామినేషన్‌ను అధికారికంగా దాఖలు చేశారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన సీనియర్ న్యాయవాదులు, యువ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు సంఘీభావం తెలుపుతూ తమ మద్దతును ప్రకటించారు. నామినేషన్ దాఖలు అనంతరం జరిగిన సమావేశంలో దిలీప్ తాళ్లూరి మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమం, వృత్తి భద్రత, గౌరవ పరిరక్షణే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సిఆర్ పీసీ సెక్షన్ 41ఏ, బి ఎన్ ఎన్ ఎస్ సెక్షన్ 35(3) వంటి కీలక అంశాలపై అసెంబ్లీ మరియు పార్లమెంట్ స్థాయిలో తాను చేసిన కృషిని గుర్తు చేస్తూ, న్యాయవాదులు అనవసర వేధింపులకు గురికాకుండా చట్టపరమైన బలమైన రక్షణ అవసరమని అన్నారు. న్యాయవాదులకు సమగ్ర ఆరోగ్య బీమా, సామాజిక భద్రతా పథకాలు, కుటుంబాలకు భరోసా కల్పించే సంక్షేమ చర్యలు అమలుకావాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ, వాటిని అరికట్టేందుకు కఠినమైన ప్రత్యేక చట్టం తీసుకురావడానికి తాను నిరంతరం పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు.బార్ కౌన్సిల్ వేదికగా న్యాయవాదుల సమస్యలపై బలమైన స్వరం వినిపిస్తూ, పారదర్శకతతో కూడిన కార్యాచరణ చేపడతానని దిలీప్ తాళ్లూరి తెలిపారు. న్యాయవాదుల ఐక్యతతోనే హక్కుల పరిరక్షణ సాధ్యమని పేర్కొంటూ, బార్ కౌన్సిల్‌ను మరింత క్రియాశీలకమైన, స్పందనాత్మక సంస్థగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# సరిపడా యూరియా నిల్వలు లభ్యం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి యూరియా పంపిణీ ప్రారంభం

**ఖమ్మం:** ఖమ్మం జిల్లాలో సరిపడా యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. నెల రోజులకు సంబంధించి 13 వేల 642 మెట్రిక్ టన్నుల యూరియా ఖమ్మం జిల్లాకు అవసరం ఉండగా, మనకు ఇప్పటి వరకు 9 వేల 407 మెట్రిక్ టన్నుల స్టాక్ వచ్చిందని, జిల్లాలో మరో 5 వేల 100 మెట్రిక్ టన్నుల స్టాక్ రిజర్వ్ ఉందని కలెక్టర్ తెలిపారు. యూరియా సరఫరాలో ఎటువంటి కొరత లేదని తెలిపారు.ఖమ్మం జిల్లాలో యూరియా బుకింగ్ యాప్ వచ్చే వరకు ఆఫ్ లైన్ పద్ధతిలో రైతు పట్టాదారు పాస్ పుస్తకం పరిశీలించి యూరియా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులు సాగు చేసే పంట స్వభావం అనుగుణంగా యూరియా సరఫరా చేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో యూరియాకు ఎటువంటి కొరత లేదని ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి ప్రతి



కొనుగోలు కేంద్రం ద్వారా యూరియా అందిస్తున్నామని రైతులు ఆందోళన చెందకుండా అవసరమైన మేర యూరియా కొనుగోలు చేసి తీసుకుని వెళ్లాలని, అధికంగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని కలెక్టర్ సూచించారు.

# ప్రతి రైతుకు సమృద్ధిగా యూరియా పంపిణీ

**తుమ్మల(ఖమ్మం ),మహా:** సాగుచేసే ప్రతి రైతుకు అవసరమైన మేర సమృద్ధిగా యూరియా సకాలంలో పంపిణీ చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం హైదరాబాద్ నుంచి యూరియా బుకింగ్ యాప్, యూరియా పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణా రావుతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో సమావేశంలో ఖమ్మం కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి సరఫరా సరిగ్గా లేని కారణంగా గత సీజన్ లో యూరియా సరఫరాలో కొంత ఇబ్బందులు వచ్చినప్పటికీ రైతులకు 9.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసామని మంత్రి తెలిపారు. ప్రస్తుత యాసంగి సీజన్ కు ఎటువంటి యూరియా కొరత లేదని, జిల్లా కలెక్టర్ల నుంచి ప్రతిపాదన అందిన వెంటనే స్టాకు పంపడం జరుగుతున్నదని మంత్రి తెలిపారు. యూరియా పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్యాక్స్ కేంద్రాలలో, ప్రైవేటు డీలర్ల వద్ద అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయాలని, యూరియా కొనుగోలు కోసం వచ్చే రైతులకు నీడ ఉండేలా షామియానా, త్రాగు నీరు వసతి కల్పించాలని మంత్రి తెలిపారు. యాప్ వినియోగంలేని జిల్లాలలో రైతుల పట్టా పాస్ పుస్తకాలను



పరిశీలించి భూ విస్తీర్ణం ఆధారంగా యూరియా అమ్మకాలు జరిగేలా చూడాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు, సంబంధిత సిబ్బందిని సేల్ పాయింట్స్ వద్ద అందుబాటులో ఉంచాలని మంత్రి తెలిపారు. జిల్లాలో ఉన్న యూరియా స్టాక్ వివరాలతో ప్రెస్ నోట్ విడుదల చేయాలని, ప్రతి సెంటర్ వద్ద అవసరమైన మేర యూరియా స్టాక్ అందుబాటులో ఉంచాలని మంత్రి సూచించారు. యూరియా రైతులకు మాత్రమే చేరాలని, ఇతర అవసరాల కోసం బదిలీ కావద్దని మంత్రి స్పష్టం చేశారు. ప్రతిరోజు యూరియా స్టాక్ వివరాలను కలెక్టర్లు పరిశీలించాలని, అవసరం ఉన్న చోట వెంటనే పంపిణీ చేయాలని అన్నారు. రాబోయే పది రోజులలో రాష్ట్ర వ్యాప్తంగా యూరియా బుకింగ్ యాప్ వినియోగంలోకి వస్తుందని మంత్రి తెలిపారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై బ్యాంకర్లు దృష్టి సారించాలి

**ఖమ్మం,మహా:** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై బ్యాంకర్లు దృష్టి సారించాలని వాటిని విజయవంతం చేసేందుకు సహకరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.సోమవారం అదనపు కలెక్టర్ కలెక్టరేట్ లో బ్యాంకర్లతో డీసీసీ, డి.ఎల్.ఆర్.సి. సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రెండవ త్రైమాసికం ముగిసే నాటికి ఖమ్మం జిల్లాలో ప్రాధాన్యత రంగం నందు నిర్దేశించుకున్న రుణ పంపిణీ లక్ష్యంలో 54.15 శాతం పూర్తి చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. 202526 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో 97 కోట్ల రూపాయల విద్య రుణాలు అందించాలని లక్ష్యం పెట్టుకున్నప్పటికీ ఇప్పటి వరకు కేవలం 14.31 కోట్ల రూపాయలు మాత్రమే అందజేయడం జరిగిందని, యువతకు, విద్యార్థులకు విద్య రుణాల పట్ల అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. పంట రుణాల పంపిణీలో బ్యాంకర్లు మంచి పురోగతి సాధించారని, వ్యవసాయ ఇన్ ఫ్రా రుణాలకు సంబంధించి కేవలం 19 శాతం మాత్రమే పంపిణీ చేయడానికి గల కారణాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ ఇన్ ఫ్రా పెంపుదలకు బ్యాంకులు ఎటువంటి రుణాలు మంజూరు చేస్తాయి, వాటిని ఎలా రైతులు వినియోగించుకోవాలో అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ వ్యవసాయ అధికారులకు సూచించారు. ఎం.ఎస్.ఎం.ఈ. లకు 202526 లో 2968 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా సెప్టెంబర్ చివరి నాటికి 1503 కోట్ల రుణం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. 9 వేల 113 స్వశక్తి సంఘాలకు 994 కోట్ల 48 లక్షలు బ్యాంకు రుణాలు అందించామని అధికారులు తెలిపారు.







ఫొటోలు:
చింతల చిరంజీవి

